క్లుప్తంగా

సాయిబాబాకు పూజలు



అలంకరణలో బాబా

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు ఏపీఎస్ఈబీ కాలనీలోని షిర్డీ సాయి బాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబాకు ఉదయం పంచామృతాలతో అభిషేకం జరిపించారు. సాయంత్రం బాబాకు పంచహారతులు ఇచ్చారు. సాయంత్రం భక్తుల జయ జయ ధ్వానాల మధ్య బాబా పల్లకీ సేవ అత్యంత వైభవోపేతంగా సాగింది. ఆలయ కమిటీ అధ్యక్షుడు విళ్లా సత్యనారాయణరావు, కోశాధికారి సుబ్బారావు, కమిటీ సభ్యులు రాజు, వేంకటేశ్వరరావు, భూలోక్, కిశోర్ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు.

తులసి మొక్కల పంపిణీ



ట్రస్టు ప్రతినిధులకు తులసి మొక్కలు ఇస్తున్న మురళీబాబు

మల్కాపురం: దశమి, ఏకాదశి సందర్భంగా ప్రకాష్‌నగర్‌లోని శివరామకృష్ణ ఆలయంలో గురువారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో కొలువుదీరిన మహా శివలింగానికి,సీతా రామ లక్ష్మణ సమేత హనుమాన్,శ్రీకృష్ణునికి,గౌరీదేవికి ప్రత్యేక పూజలు చేశారు.దీనిలో భాగంగా సామాజిక సేవా కార్యకర్త సూరిశెట్టి మురళీబాబు ఆలయ ట్రస్టు ప్రతినిధులకు, మహిళలకు తులసి మొక్కలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి బూరాడ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

కొత్తపాలెంలో వ్యక్తి ఆత్మహత్య



హేమంత్ కుమార్(ఫైల్)

గోపాలపట్నం: జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెం డీఏఆర్ నగర్‌లో నివాసముంటున్న లక్కోజు హేమంతకుమార్(38) ఉరి వేసుకుని మృతి చెందాడు. గోపాలపట్నం సీఐ సురేష్ తెలిపిన వివరాలు.. హేమంత్‌కుమార్ ఎలక్ట్రికల్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం ఇంటి లోపలి నుంచి గడియ పెట్టకుని ఉన్నాడు. రాత్రి అవుతున్నా బయటకు రాకపోవడంతో తల్లి తలుపులు తీసేందుకు యత్నించింది. ఎంతకీ తలుపులు తెరవకపోవడంతో స్థానికుల సాయంతో తలుపు విరిచి చూసే సరికి ఉరి వేసుకుని కనిపించాడు. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. మృతుడు రాసిన సూసైడ్ లెటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. తన మృతికి ఎవరూ కారణం కాదని లెటర్‌లో రాసివుంది. ఇటీవల భార్య పుట్టింటికి వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్నాడు. ఆర్థిక ఇబ్బందులే ఆత్మహత్యకు కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. మృత దేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు.

మనస్తాపంతో యువకుడు..

మర్రిపాలెం : కంచరపాలెం 5వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువకుడు మనస్తాపం చెంది ఆత్మహ్యతకు పాల్పడిన ఘటన వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాలు.. ఓల్డ్ ఐటీఐ జంక్షన్ దరి హ్యాపీహోమ్స్ అపార్ట్‌మెంట్‌లో తల్లిదండ్రులతో కలిసి నివసిస్తున్న వరాహగిరి మురళీధర్ (19) సెకండ్ ఇయర్ బీటెక్ చదువుతున్నాడు. బుధవారం రాత్రి ఫోన్ సిగ్నల్ రావడం లేదు.. టెర్రస్ పైకి వెళ్తున్నా అని చెప్పి వెళ్లాడు. తర్వాత ఫ్లాట్స్‌లో ఉన్న వారు ఎవరో కింద పడిపోయారు అని చెప్పడంతో తల్లిదండ్రులు వెళ్లి చూడగా వారి కుమారుడు మురళీధర్ అని గుర్తించిఅంబులెన్స్‌లో కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్టు తెలిపారు. తాను అనుకున్నది చేయలేకపోతున్నానని మనస్తాపం చెంది, సోదరుడిని బాగా చదివించమని వాట్సప్ స్టేటస్ పెట్టాడని మృతుని స్నేహితులు తెలిపారు. యువకుడి తండ్రి మహేష్ గిరి ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ కనకరాజు కేసు దర్యాప్తు చేపట్టారు.

చంద్రబాబు.. నీకు ఇది తగునా ?

- మండిపడుతున్న పింఛనర్లు
- సాయంతో సచివాయాలకు వృద్ధులు

టీడీపీ అధినేత చంద్రబాబు.. ఆయన తొత్తులపై పింఛనర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాళ్ల రాజకీయం కోసం ఇళ్లల్లో హాయిగా ఉన్న మమ్మల్ని ఇలా ఎండలో తిప్పడం న్యాయమేనా అని ప్రశ్నిస్తున్నారు. మాకు ఏ కష్టం తెలియకుండా వలంటీర్లు తెల్లవారే సరికి వచ్చి పింఛన్ ఇచ్చి పోయేవారు. ఇప్పుడు చంద్రబాబు తన వాళ్లతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం వల్ల వలంటీర్లతో పింఛన్ల పంపిణీ ఆపేశారంటున్నారు.. నడవ లేని.. ఆసరా కోసం ఎదురు చూస్తున్న మమ్మల్ని ఇలా అవస్థలకు గురి చేయడం మంచిది కాదని వృద్ధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



మల్కాపురం సచివాలయం వద్ద పడిగాపులు కాస్తున్న పింఛన్‌దారులు

మల్కాపురం: వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్ కోసం ఇక్కట్లు కొనసాగుతున్నాయి. ఈ నెల పింఛన్ల పంపిణీ సచివాలయాల్లో బుధవారం మధ్యాహ్నం నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. నిజానికి ప్రతి నెలా ఒకటో తేదీన వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ అందించేవారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల్పించిన ఆటంకం వల్ల వలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ చేయవద్దని ఎన్నికల కమిషన్ ఆదేశాలిచ్చింది. దీంతో సచివాలయాల్లో సిబ్బంది పింఛన్లు అందజేస్తున్నారు. ఇంటి వద్ద తీసుకునే వృద్ధులు నానా కష్టాలు పడుతూ సచివాలయాలకు ఎండలో వెళుతున్నారు. ఇంటి నుంచి కొందరు ఒంటరిగా రాలేక కుటుంబ సభ్యులను తోడు తీసుకువెళ్లారు. నడవలేని మరికొందరు ఆటోల మీద సచివాలయానికి చేరుకొని పింఛన్లు తీసుకున్నారు.జీవీఎంసీ 61వ వార్డు మరిడి మాంబ కల్యాణ మండపం సమీపంలోని సచివాలయానికి మల్కాపురం,పల్లివీధి,గొల్లవీధి,నగరాల వీధి,జాలరివీధి ప్రాంతాల నుంచి వృద్ధులు,వికలాంగులు గురువారం ఉదయమే వచ్చారు. అధికారులు వచ్చే వరకు వేచి ఉండి పింఛన్ అందుకున్నారు.

నా కుమారుడితో వచ్చాను



వృద్ధాప్యంతో పాటు చూపు మందగించింది. సరిగ్గా నాలుగు అడుగులు వేస్తే ఆయాసం వస్తోంది. అయినా పింఛన్ తీసుకోవటానికి రావాలని చెప్పడంతో నా కుమారుడు సాయంతో సచివాలయానికి వచ్చాను. ఇంతకాలం మా ప్రాంత వలంటీర్ ఇంటికి వచ్చి తెల్లవారే పింఛన్ ఇచ్చేది.చంద్రబాబు పుణ్యమా అని మాకు ఈ పరిస్థితి వచ్చింది.

– కాంతమ్మ,శెట్టిబలిజవీధి,మల్కాపురం

కళ్లు సరిగ్గా కనిపించవు



నా రెండు కళ్లు సరిగ్గా కనిపించవు. అయినా పింఛన్ కోసం మా వీధిలో ఉన్న యువకుడి సాయంతో ఇక్కడకు వచ్చాను. పింఛన్ డబ్బులే జీవనాధారం. మా లాంటి వారిని సచివాలయం చుట్టూ తిరిగే పరిస్థితి చంద్రబాబు కల్పించాడని తెలిసింది. ఆయన అంటే అసహ్యం వేస్తుంది. అలాంటి నాయకుడు ప్రజలకు ఏం మేలు చేయగలడు.

–నూరిబాబు, గొల్లవీధి,మల్కాపురం

వైఎస్సార్‌సీపీతోనే యాదవులకు గుర్తింపు

- బొత్స ఝాన్సీ, ఆడారి ఆనంద్‌కుమార్‌ల మంచితనం చూసి గెలిపించండి
- మేయర్ గొలగాని హరివెంకటకుమారి



ఎన్నికల ప్రచారంలో మేయర్ హరివెంకటకుమారి, మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి తదితరులు

మల్కాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట ఇస్తే ఎంతటి కష్టం వచ్చినా నిలబడతారని మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. విశాఖ నగరంలో యాదవులకు పలు కీలక పదవులను ఇచ్చి వైఎస్సార్‌సీపీలో వారికి సముచిత స్థానాన్ని ఆయన కల్పించారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సాయంత్రం 59వ వార్డు నక్కవానిపాలెం, శాంతిగిరి కాలనీ ప్రాంతాల్లో యలమంచలి మున్సిపాల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, పార్టీ పశ్చిమ ఎన్నికల పరిశీలకులు పీలా ఉమారాణి, కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ యాదవ్‌లతో కలిసి ఆమె పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ల మంచితనం చూసి వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో వారిని గెలిపించాలని ప్రజలను కోరారు. పార్టీ నాయకులు మళ్ల ధనలత, తోనంగి వెంకటరమణి, పుర్రె సురేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

‘పశ్చిమ’లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేద్దాం



మాట్లాడుతున్న బీఎస్ కృష్ణ. చిత్రంలో డిప్యూటీ మేయర్ శ్రీధర్

విశాఖ విద్య: విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విశాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.కృష్ణ(ఆల్ఫా కృష్ణ) అన్నారు. 52వ వార్డులోని పలు కాలనీల్లో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, స్థానిక నాయకులతో కలసి గురువారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని వారు అభ్యర్థించారు. నేతాజీనగర్ కాలనీ వాసులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎంపీగా బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్ కుమార్ గెలుపు ఆవశ్యకతను వివరించారు. ఆడారి ఆనంద్ కుమార్ అనేక అభివృద్ధి కార్యక్రమాలతో చేరువయ్యారని వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి పశ్చిమలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగర వేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జియ్యాని మారుతి , శ్రీదేవి వర్మ పాల్గొన్నారు.

జోరుగా వైఎస్సార్‌సీపీ శ్రేణుల ప్రచారం



90వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న శ్రీను తదితరులు



ఇందిరాకాలనీలో ప్రచారం చేస్తున్న వార్డు అధ్యక్షుడు ఆడారి హరీష్

విశాఖ విద్య: వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ శ్రేణులు ప్రచారం ముమ్మరం చేశాయి. పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని అన్ని వార్డుల్లో గురువారం విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు.

- జీవీఎంసీ 90వ వార్డు పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీలో వైఎస్సార్‌సీపీ నాయకుడు నమ్మి శ్రీను ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్యం, అప్పలనాయుడు, రామకృష్ణ,గోవింద్, రమేష్, లలిత, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

60,61వ వార్డుల్లో

మల్కాపురం: జీవీఎంసీ 60వ వార్డు ఇందిరాకాలనీ పరిధిలో వార్డు పార్టీ అధ్యక్షుడు ఆడారి హరీష్ స్థానిక నాయకులు,గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

- 61వ వార్డు మల్కాపురం,ప్రకాష్‌నగర్ తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ కొణతాల సుధ,గృహ సారథులు, ప్రచారం చేశారు.
- 58,59వ వార్డుల పరిధిల్లో ఆయా ప్రాంతాల గృహసారథులు,సచివాలయాల కన్వీనర్లు ఇంటింటి ప్రచారం చేపట్టారు.



మల్కాపురం వద్ద ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ కొణతాల సుధ

కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామాలు



బెహరా భాస్కరరావును ఆయన ఇంటి వద్ద కలిసిన వలంటీర్లు

గోపాలపట్నం: వలంటీర్ల రాజీనామాలు కొనసాగుతున్నాయి. టీడీపీ, జనసేన నాయకులు తమ ఆత్మాభిమానం దెబ్బతినేలా విమర్శలు చేయడంతో పాటు ఈసీకి ఫిర్యాదు చేయించడంతో వృద్ధులకు సేవ చేసే అవకాశం కోల్పోయామని వాపోతున్నారు. ప్రతిపక్షల తీరును నిరసిస్తూ గురువారం జీవీఎంసీ 91, 92 వ వార్డులకు చెందిన పలువరు వలంటీర్లు రాజీనామాలు చేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావును ఆయన ఇంటి వద్ద కలిశారు. తామంతా స్వచ్ఛందంగా రాజీనామాలు చేశామని.. ఇప్పటి నుంచి జగనన్న సైనికులమవుతామని తెలిపారు. 458 సచివాలయం పరిధిలో 12 మంది, 480 సచివాలయం పరిధిలో 12 మంది, 481 సచివాలయం పరిధిలో 8 మంది రాజీనామాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా దృక్పథంతో విధులు నిర్వహిస్తుంటే తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ నాయకులు అభద్రతా భావంతోనే నిందలు మోపి దారుణంగా మాట్లాడుతున్నారన్నారు. తమ ప్రాంతంలో ఉన్న వృద్ధులు, వికలాంగులు పడుతున్న ఇబ్బందులు చూసి బాధపడాల్సి వస్తోందని వాపోయారు. బెహరా భాస్కరరావు మాట్లాడుతూ ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మంచిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధమయ్యారని చెప్పారు.

అవకాశమివ్వండి.. మరింత అభివృద్ధి చేస్తా

- వైఎస్సార్‌సీపీ ‘పశ్చిమ’ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్
- 92వ వార్డులో ఇంటింటా ప్రచారం



92వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్



లక్ష్మీనగర్‌లో స్థానిక సమస్యలపై ఆరా తీస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్

గోపాలపట్నం: పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రతి రోజు ప్రజల్లో ఉంటూ తానేంటో.. ఏడాదిన్నర కాలంలో ఏమి చేశానో తెలియజేస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నారు. ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకుంటున్నారు. వారి సమస్యలపై ఆరా తీస్తున్నారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అని అడుగుతున్నారు. జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో గురువారం ఉదయం 92వ వార్డు లక్ష్మీనగర్‌లో ప్రచారం నిర్వహించారు. ఓటర్లను ఆడారి ఆనంద్ కుమార్ కలిసి తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గానికి సమన్వయకర్తగా వచ్చిన తరువాత అనేక కార్యక్రమాల్లో పాల్గొని ఇంటింటికీ వెళ్లానని తెలిపారు. తన దృష్టికి వచ్చిన రహదారులు, కమ్యూనిటీ హాళ్లు, కాలువలు వంటి సమస్యలను పరిష్కరించానని చెప్పారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. నియోజకవర్గంలో చాలా సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని, ఇక్కడి కొండవాలు ప్రాంతాల్లో తీవ్రమైన సమస్యలు ఉన్నాయని, వాటిని దశల వారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దేవస్థానం స్థలాల్లో నివసించే వారికి శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచిస్తున్నారన్నారు. మళ్లీ ఆయనను సీఎంను చేస్తేనే ఇటువంటి దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయని చెపపారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

గత ఎన్నికల్లో గెలిచిన టీడీపీ ఎమ్మెల్యే ఐదేళ్లుగా కనిపించలేదని, ఇపుడు ఎన్నికలు వచ్చాయని మళ్లీ జనంలోకి వస్తున్నాడని ఆడారి ఆనంద్‌కుమార్ విమర్శించారు. తెలుగుదేశం పార్టీ వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని.. వారు రాకముందే వలంటీర్లను ఆపేశారన్నారు. ప్రతిపక్షాల కుట్రల వల్ల అవ్వాతాతలు, దివ్యాంగులు పింఛన్ కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. భవిష్యత్తులో వలంటీర్లకు బదులు జన్మభూమి కమిటీలు దోచుకోవడానికి.. దాచుకోవడానికి వస్తాయని, ఇలాంటి వారిని దగ్గరికి కూడా రానివ్వొద్దన్నారు. అవినీతి లేని జగనన్న పాలనే మళ్లీ రావాలని, అందుకు మీరంతా ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ 91, 92 వార్డు అధ్యక్షులు గుణిశెట్టి శ్రీనివాసరావు, అప్పల స్వామి నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జి గేదెల మురళీకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కిరండూల్ పాసింజర్‌కు థర్డ్ ఏసీ ఎకానమీ కోచ్

తాటిచెట్లపాలెం : వేసవి వేళ ప్రయాణికుల సౌకర్యార్థం ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేర్ డివిజన్ పరిధిలో నడుస్తున్న విశాఖపట్నం – కిరండూల్ (08551 /08552) పాసింజర్ స్పెషల్ రైలుకు ఒక థర్డ్ ఏసీ ఎకానమీ కోచ్ జత చేస్తున్నట్లు సీనియర్ డీసీఎం ఏకే త్రిపాఠి తెలిపారు.

- వాల్తేర్ డివిజన్, కేకే లైన్ పరిధి బొర్రా గుహలు – కరకవలస స్టేషన్ల మధ్య బ్రిడ్జి పునర్నిర్మాణ పనులు చేపడుతున్నందున ఏప్రిల్ 10న విశాఖపట్నం – కిరండూల్ (08551), కిరండూల్ – విశాఖపట్నం (085520 పాసింజర్ రైళ్లు ఇరువైపులా రద్దు చేస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ అధికారులు తెలిపారు.

ఆనంద్‌కుమార్‌ను ఆదరించండి



ఆడారి ఆనంద్‌ను ఆదరించాలని ఓటర్‌ను అభ్యర్థిస్తున్న పిల్లా రమాకుమారి



ఎలా చదువుతున్నావు అంటూ విద్యార్థిని ఆప్యాయంగా పలకరిస్తున్న రమాకుమారి

- 59వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పిల్లా రమాకుమారి

మల్కాపురం: ‘మంచివాడు..మలినం లేని వాడు మీ అందరికీ నాయకుడైతే ఆయన పాలించే ప్రాంతమంతా ఆదర్శంగా నిలుస్తుంద’ ని యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం జీవీఎంసీ 59వ వార్డు నక్కవానిపాలెంలో వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీయాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆప్యాయంగా పలకరించి,వారి యోగక్షేమాలు తెలుసుకుని, వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న తన సోదరుడు ఆడారి ఆనంద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. చంద్రబాబునాయుడుకు పేదలంటే చులకన..వారు ఆర్థికంగా ఎదగకూడదని ఎప్పుడు ఆలోచిస్తాడని ప్రజలకు వివరించారు.అర్హులైన వారికి ఇంటి వద్దకే సామాజిక పింఛన్లు వలంటీర్ల ద్వారా అందిస్తుంటే చూడలేక తన నమ్మిన బంటుతో కోర్టులో కేసు వేయించి వలంటీర్లు బయటకు రాకుండా కట్టడి చేశారని మండిపడ్డారు.వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రతి పేద వానికి ఇంటి వద్దకే సచివాలయం ద్వారా అవసరమైన సేవలు అందిస్తున్నారని చెప్పారు. గతంలో టీడీపీ ప్రభుత్వం పేదలకు ఇలాంటి సేవలు అందించిందా అని ప్రశ్నించారు. కష్టం అంటే ఆనంద్ అండగా నిలుస్తాడని.. అటువంటి వాడిని మీరు గెలిపిస్తే మీ సమస్యలు పరిష్కరిస్తారని వివరించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ,నాయకులు పుర్రె సురేష్‌యాదవ్,బంగ్రరాజు,నర్సింగ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా సీఎం జగన్

- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలకూ మేలు
- మద్దుతుగా నిలిచి గెలిపించండి
- ‘పశ్చిమ’ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్
- 62వ వార్డులో ఎన్నికల ప్రచారం



62వ వార్డులో ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్



ఆడారి ఆనంద్‌కుమార్‌కు హారతులిస్తున్న మహిళలు

సింధియా: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉన్నారని వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో గురువారం గుడివాడ అప్పన్న కాలనీలో పాదయాత్రగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ముందుగా స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ జన బలమే గీటురాయిగా, సామాజిక న్యాయమే పరమావధిగా, గెలుపే లక్ష్యంగా శాసన సభ, లోక్‌సభ స్థానాల్లో పోటీ పడుతున్న వైఎస్సార్‌సీపీకి ప్రజలంతా అండగా ఉన్నారన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం సీఎం జగన్ అమలు చేశారని, రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల వల్ల పేద కుటుంబాలు ఎంతో లబ్ధి పొందాయని చెప్పారు. రైతులు, కార్మికులు, విద్యార్థుల అభ్యున్నతికి పెద్దపీట వేశారన్నారు. సచివాలయం-వలంటీర్ వ్యవస్థ ద్వారా గడప వద్దకే ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించారని, విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారని, వాటి వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని పేర్కొన్నారు.

‘కూటమి’ని నమ్మవద్దు

వైఎస్సార్ టీయూసీ 3 జిల్లాల ఇన్‌చార్జి కలిదిండి బద్రీనాథ్ మాట్లాడుతూ టీడీపీ–జనసేన–బీజేపీలు కూటమిగా కలిసివచ్చినా వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఆపలేరన్నారు. వ్యవసాయ, డ్వాక్రా రుణాలు మాఫీ చేయకుండా రైతులను, మహిళలను, ఇంటికో ఉద్యోగం ఇస్తానని నిరుద్యోగులను.. ఇలా అన్ని వర్గాలను మోసం చేసిన టీడీపీ.. కూటమి నాయకులతో కలిసి ఓట్లు అడగడానికి వస్తున్నారని, అటువంటి వారిని నమ్మవద్దన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు అండగా ఉంటూ, గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమరనాథ్, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌లను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షులు భీశెట్టి గణేష్, నరేష్, సోమాధుల సురేష్, నియోజకవర్గంలోని వార్డుల అధ్యక్షులు, ఇన్‌చార్జ్‌లు, మండల అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

15 నుంచి ఓపెన్ డిగ్రీ విద్యార్థులకు ప్రాక్టికల్స్

మద్దిలపాలెం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2021–22 విద్యా సంవత్సరం ప్రవేశం పొందిన విద్యార్థులకు ఈ నెల 15 నుంచి ప్రాక్టికల్ పరీక్షలతో పాటు, నాలుగో సెమిస్టర్ తరగతులు నిర్వహించనున్నామని అధ్యయన కేంద్ర కోఆర్డినేటర్ జి.రాజుకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు టైమ్ టెబుల్‌ను పోస్టల్ చిరునామాలకు పంపించామని పేర్కొన్నారు. విధిగా విద్యార్థులు హాజరు కావాలని ఆయన సూచించారు.